క్లుప్తంగా

పెద్దమ్మ ఆలయంలో ఎంపీ, ఎమ్మెల్సీ పూజలు



పూజలు చేస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం పెద్దమ్మ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిందం సబిత, సర్పంచ్ అశోక్, ఆర్డీఓ శ్యాంప్రకాశ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, పట్టణాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, తహశీల్దార్ సత్యనారాయణ, రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం చేస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రం శివ్వంపేటకు చెందిన లచ్చయ్య కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. మెరుగైన చికిత్స కోసం మరింత సాయం చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, ముత్యాలు, ఖాదీర్ తదితరులు ఉన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం



మేకలకు మందులు వేస్తున్న వైద్య సిబ్బంది

తూప్రాన్: మండల పరిధిలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణకు పశు వైద్యాధికారులు ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గొర్ల కాపరుల వద్ద సుమారు 1,600 గొర్రెలు, మేకలు ఉన్నట్టు తూప్రాన్ అసిస్టెంట్ వైద్యాధికారి లింగమూర్తి తెలిపారు. ఈ జీవాలకు నట్టల మందు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గొర్రె కాపరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్, మన్నె నవీన్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి, గోపాలమిత్ర పల్లెపాటి అశోక్, మానస, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాలు పంపిణీ



సీసీ కెమెరాలు అందిస్తున్న శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లి పాఠశాలకు ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ సీసీ కెమెరాలను బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో హెచ్‌ఎం యాదగిరి, ఉపాధ్యాయులు మెట్టు రాములుశర్మకు ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ సీసీ కెమెరాలను అందజేశారు. సీసీ కెమెరాల ద్వారా పాఠశాలకు, గ్రామానికి వచ్చే వారి వివరాలు త్వరగా తెలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా అతనికి కృతజ్ఞతలు తెలిపారు.

పట్టా సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్ అందిస్తున్న ఎంపీపీ నవనీత

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి మండల కేంద్రం మనోహరాబాద్‌లో ఎంపీపీ పురం నవనీత పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకున్న పేదలకు పట్టా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం



రామాయంపేట(మెదక్): శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, తదితరులు

రామాయంపేట(మెదక్): అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులో కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ దేవుని జయ ప్రారంభించారు. వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు అనిల్‌కుమార్, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్, ఇతర నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, దేవుని రాజు, మల్యాల కిషన్, సరాఫ్ శ్యాం, డాక్టర్ శ్రావణి, వైద్య సిబ్బంది, మహిళా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని టెలికాం అడ్వైజరీ కమిటీ జిల్లా సభ్యులు కాశీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరంలో అవసరమున్న వారికి ఉచితంగా అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకటాపూర్(ఆర్)లో శుక్రవారం వైద్యశిబిరాన్ని సర్పంచ్ చంద్రశేఖర్‌గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో కంటి వెలుగు వైద్యశిబిరంలో ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తుందని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో 580 మంది అర్హులు ఉన్నారని వివరించారు. వచ్చే మంగళవారం వరకు క్యాంప్ కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు సృజన, ఏఎన్‌ఎం శ్రీధర్‌రెడ్డి, లక్ష్మి, రేణుక, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ మమత ఆశవర్కర్లు, వీఆర్‌ఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): వెంకటాపూర్(ఆర్)లో..



అల్లాదుర్గం(మెదక్): ముస్లాపూర్‌లో..

హాల్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: పట్టణ శివారు పసుపులేరు ఒడ్డున ఉన్న రేణుకామాత అమ్మవారిని శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రేణుకామాత ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్, దుకాణ సముదాయానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డమీద కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు యం.గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ అశోక్, గౌడ సంఘం నాయకులు ముత్యంగౌడ్, ప్రవీణ్ గౌడ్, అశోక్‌గౌడ్, జనార్దన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

వరిలో మొగిపురుగును నివారించుకోవాలి



రేగోడ్(మెదక్): కొత్వాన్‌పల్లిలో వరిని పరిశీలిస్తున్న ఏఓ జావిద్



కౌడిపల్లి(నర్సాపూర్): తునికిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ రాజశేఖర్‌గౌడ్

కౌడిపల్లి(నర్సాపూర్): రైతులు వరి పంటలో మొగిపురుగును నివారించుకోవాలని ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తునికిలో రైతులకు పంటలసాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పంటలో మొగిపురుగు సోకుతుందన్నారు. నివారణ కోసం ఎకరాకు 400గ్రాముల కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్, లేదా ప్రొఫినోఫాస్ 400మి.లీ 200లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. వరి చిరుపొట్ట దశకు ముందు పొటాష్‌కు వేసుకోవాలన్నారు. పంట రుణాలు రిన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, గ్రామస్తులు శంకర్, మోషయ్య, మానిక్యరెడ్డి, రాములు రైతులు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్, టి.లింగంపల్లి గ్రామాల్లో యాసంగి పంటల సాగుపై రైతులకు స్థానిక ఏఓ జావిద్ అవగాహన కల్పించారు. అనంతరం కొత్వాన్‌పల్లి గ్రామంలో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సునీల్ కుమార్, వినీత్ కుమార్, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బలోపేతానికి రాష్ట్రంలోని 11 వేల కేంద్రాల్లో యుద్ధప్రతిపాదికన కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నాయని, ప్రజాగోస – బీజేపీ భరోసా పేరుతో ఈ సమావేశాలు కొనసాగిస్తామని బీజేపీ నాయకుడు రఘువీరారెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని చండూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ్ ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యానారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేష్, యువమోర్చా అధ్యక్షుడు సత్యం, శక్తి కేంద్రం సహా ఇన్‌చార్జ్ భిక్షపతి, నాయకులు శివకుమార్, ఎల్లప్ప, నర్సింలు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఖదీర్ ఖాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్



ఖదీర్‌కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్

మెదక్ మున్సిపాలిటీ: ఇటీవల మృతి చెందిన ఖదీర్ ఖాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ అన్నారు. శుక్రవారం మెదక్‌లో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. చైన్ స్నాచింగ్‌లో అనుమానితుడిగా ఖదీర్‌ఖాన్ ను అరెస్ట్ చేసిన పోలీసులు నేరం ఒప్పించడం కోసం తీవ్రంగా కొట్టడంతో చనిపోయాడని, ఆ నేరంతో ఖదీర్‌ఖాన్‌కు సంబంధం లేదని నిర్ధారణ అయ్యాక గుట్టుచప్పుడు కాకుండా వదిలేశారని ఆరోపించారు. నేరంతో సంబంధం లేని వ్యక్తిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి హింసించడం అత్యంత దుర్మార్గమన్నారు. కుటుంబ పెద్దగా ఖదీర్ ఖాన్ మరణంతో భార్య, ముగ్గురు పిల్లలు అనాథలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, కోశాధికారి నరసమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం తదితరులు ఉన్నారు.

అడిషనల్ కలెక్టర్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ దంపతులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామిని శుక్రవారం సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అడిషనల్ కలెక్టర్ పూజలు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ధనుంజయ్‌శర్మ అభిషేకం, పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శశిధర్, ఆర్ఐ కిషన్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ షాపుల టెండర్లు వాయిదా

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని పాత బస్టాండ్ ఎదుట ఉన్న మున్సిపల్ షాపుల టెండర్లు వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ జానకిరాంసాగర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం నిర్వహించేందుకు ప్రకటన చేసి 41 దరఖాస్తులను కూడా మున్సిపల్ అధికారులు స్వీకరించారు. కాని అనివార్య కారణాలతో టెండర్లు వాయిదా వేసినట్లు తెలిపారు. టెండర్లు ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

దర్గాలో సామూహిక ప్రార్థన



అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను సన్మానిస్తున్న ముస్లింలు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ దర్గాలో సయ్యద్ అహ్మద్ నూరుల్లా హుసేని హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరయ్యారు. అనంతరం ముస్లిం పెద్దలు ఎమ్మెల్యేను సన్మానించారు. అంతకు ముందు ముస్లింలు చాదర్‌ను ప్రత్యేక ప్రార్థనలతో ఊరేగించి, దర్గాలో సమర్పిస్తారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ సర్వరాజొద్దీన్, జిల్లా మైనార్టీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి ఏం.ఎ. సలీమ్, ముఖ్తార్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరప్ప, నాయకులు నాయికోటి భాస్కర్, చింత రవి, కమ్మరి సిద్ధయ్య, గోవిందచారి, సల్లాద్దీన్, దస్తగిరి, శీను ముర్తుజా తౌసిక్, చౌకత్, వహిద్, తస్లీమ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల, పోతరాజుల ఆటపాటలు, శివశక్తుల శిగాలతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు ఆలయానికి చేరుకుంది. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఓడిబియ్యం పోశారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

కొండపాక(గజ్వేల్): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ ర్యాగల్ల సుగుణ అన్నారు. మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో మంజూరైన నిధులతో సీసీరోడ్డు పనులను శుక్రవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, సర్పంచ్ బడేకోలు లావణ్యలతో కలిసి ప్రారంభించారు. ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగరావు, నాయకులు కిరణ్‌గౌడ్, ఐలయ్య, వడ్ల గాలయ్య, మైలారం శ్రీనివాస్, ఎగుర్ల తిరుపతి, బాల్‌నర్సయ్య, దండుగుల లక్ష్మణ్, ఆకుల ప్రదీప్, ఎల్లయ్య, తాళ్లపల్లి కిష్టయ్య, గౌరయ్య, సాయిబాబ, నర్సయ్య పీఆర్‌ఏఈ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..



బహిరన్‌దిబ్బ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రారంభమైన మధ్యాహ్న భోజనం

అల్లాదుర్గం(మెదక్): పాఠశాలలో పురుగుల అన్నం శీర్షికతో ‘సాక్షి’లో శుక్రవారం వార్త ప్రచురితమైంది. బహిరన్‌దిబ్బ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు అన్నం తినడం మానేశారు. ఇంటి నుంచే టిఫిన్ బాక్సులు తెచ్చుకొని భోజనం చేస్తున్నారు. జిల్లా, మండల విద్యాధికారులు పట్టించుకోవడం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వంట కార్మికులు మధ్యాహ్న భోజనం వండటం మానేశారు. ఈ సంఘటనపై ‘సాక్షి’ పూర్తి వివరాలతో వార్తను ప్రచురితం చేసింది. ఈ వార్తకు స్పందించిన మండల విద్యాధికారులు మరో పాఠశాల నుంచి మంచి బియ్యం తెచ్చి శుక్రవారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టారు. అయితే పౌర సరఫరాల శాఖ, జిల్లా స్థాయి అధికారులు మాత్రం స్పందించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పురుగులు ఎలా వచ్చాయి. ఇందులో ఎవరి నిర్లక్ష్యం ఉంది. నాణ్యత లేని బియ్యం ఏలా సరఫరా చేస్తున్నారో ఏ అధికారి విచారణ చేపట్టలేదని వాపోయారు. పౌర సరఫరాల శాఖ గోదాం నుంచి పురుగుల బియ్యం సరఫరా చేస్తుంటే అధికారులు ఎందుకు విచారణ చేయడం లేదని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. పురుగుల అన్నం తిని విద్యార్థులకు జరగకూడనిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం పాఠశాలకు చేరుకొని మధ్యాహ్న భోజనం పెట్టినా.. పురుగుల అన్నానికి ఎవరిది బాధ్యతతో విచారణ చేయక పోవడం ఏమిటని వారంటున్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయి విచారణ జరిపించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం జనార్దన్, పాఠశాల చైర్మన్ అంజనేయులు, హెచ్‌ఎం సత్యకుమార్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలోని ఎస్సీ కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధులతో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ ఉమాదేవి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో కోటి రూపాయలు మంజూరయ్యాయని, వీటిలో రూ.61 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, మిగతా నిధులతో అసంపూర్తిగా నిలిపించి పోయిన మండల పరిషత్ భవన నిర్మాణం పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం ప్రతీ ఒక్కరు హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను విడుదల చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెన్నయ్య, కొల్చారం పీఏసీఎస్ చైర్మన్ మనోహర్, నాయకులు శేఖర్, కృష్ణ, కారోబర్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకం ఇవ్వాలి



ఆందోళనకారులకు నచ్చచెబుతున్న పోలీసులు

శివ్వంపేట(నర్సాపూర్): ధరణి పేరుతో రికార్డులల్లో పేరు తొలగించి కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకం ఇవ్వడం లేదని మండలంలోని చెండి గ్రామానికి చెందిన జయమ్మ, సూర్యం ఆరోపించారు. తాతల కాలం నుంచి భూమి కాస్తు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న తమ భూమికి సంబంధించి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వడంలో ఇబ్బందులకు గురుచేస్తున్నట్లు ఆరోపిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితులు శుక్రవారం ఆందోళన చేశారు. మండల పరిధిలోని చెండి గ్రామానికి చెందిన జయమ్మ, సూర్యం కుటుంబానికి సంబంధించి సర్వేనంబర్ 133లో 35 గుంటల భూమి ధరణి రికార్డుల్లో నమోదు కాలేదని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పట్టాలు పొంది భూమి సాగు చేసుకుంటూ, బ్యాంకు నుంచి రుణాలు సైతం పొందామని ధరణి పేరుతో రికార్డుల్లో పేరు తొలగించి, కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకం ఇవ్వడం లేదని ఆరోపించారు. గతంలో తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా సర్వేయర్ వచ్చి మా భూమిని సర్వే చేసి వివరాలు నమోదు చేసినా.. నేటికి సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తుండడంతో సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆందోళనకారులకు నచ్చచెప్పారు. 15 రోజుల్లో భూమికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు కార్యాలయం నుంచి వెళ్లిపోయారు.

ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు



పెద్దశంకరంపేట(మెదక్): కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని బండపోతుగల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులు, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల విద్యార్థుల్లో డీఈఓ నందీశ్వర్, ఎంఈఓగా ప్రణయ్, ప్రధానోపాధ్యాయురాలిగా రిషిక, ఉపాధ్యాయులుగా వైష్ణవి, అనూష, శ్లోక, పూజ, దుర్గమ్మ, మోహన్, రేవంత్‌కుమార్, అబ్దుల్లా, ప్రవీణ్, సంతోష్‌లు వ్యవహరించారు. ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులను హెచ్‌ఎం రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది వెంకటరమణ, సునీల్ అభినందించారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓగా శ్రీవర్ధన్, ఎంఈఓగా వంశీకృష్ణ, హెచ్‌ఎంగా శ్రావణి, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా రామకృష్ణ, ఉపాధ్యాయులుగా అమలాపాల్, స్నేహిత, గౌతమ్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు సుమంగళ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి పర్యవేక్షించారు.

నల్లపోచమ్మ ఆలయంలో దుకాణాల వేలం



ఆలయం వద్ద వేలంపాటను నిర్వహిస్తున్న నిర్వాహకులు

కౌడిపల్లి(నర్సాపూర్): వచ్చే నెలలో మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయ ఉత్సవాలు జరగనుండగా.. శుక్రవారం వేలంపాట నిర్వహించారు. దేవాదాయశాఖ సూపరింటెండెంట్ శివరాజ్, ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం వద్ద కొబ్బరికాయలు, దుఖానాలు, వాహనాల పార్కింగ్, టెంట్ సామగ్రికి వేలంపాట నిర్వహించారు. కాగా కొబ్బరికాయలు ఏడాది కాలానికి రూ. 28లక్షలకు దౌల్తాబాద్‌కు చెందిన వెంకటేశంగౌడ్ వేలంలో సొంతం చేసుకున్నారు. టెంట్ సామగ్రికి రూ. 2,60,000కు తునికి గ్రామానికి చెందిన సురేష్, జాతర సమయంలో అయిదు రోజుల పాటు వాహనాల పార్కింగ్ కోసం రూ.15 వేలకు మధు వేలంపాటలో సొంతం చేసుకున్నారు. దీంతో పాటు నాలుగు దుఖానాలకు రూ. 24,60,000, గ్రామానికి చెందిన శ్రీకాంత్, మధుగౌడ్, శ్రీనివాస్, యాదాగౌడ్‌లు వేలంలో సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉండగా టెంట్‌సామగ్రి వేలంపాట వేయవద్దని గ్రామానికి చెందిన టెంట్ హౌజ్ నిర్వాహకులు ఈఓతో వాగ్వివాదానికి దిగారు. కాగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంలో సభ్యులు పాల్గొన్నందున వేలం వేస్తున్నట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి, హరిచంద్‌తండా సర్పంచ్‌లు సాయిలు, లక్యానాయక్, ఉపసర్పంచ్ మానిక్యరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాయాగౌడ్, అమర్‌సింగ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహీం, గ్రామా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్, శ్యాంరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.